# పేరు

**శ్రీ యం. అకిల్ అలి**

★

ఈ పేరు అనేదానికి అర్థం చాలా వుంది. లోకంలో ప్రతీమనిషికి పేరు అంటూ ఒకటి వుంటుంది. ఈ పేరువల్లే మనిషి గుర్తించబడుతున్నాడు. ఈ పేరు అనేది పెట్టడం యెలావచ్చిందో కనుక్కోటం కష్టం. చూడండీ ఒకగుంపులో పోతున్న మనవాడ్ని పిలవాలంటే 'ఏవోయి ఇలా రా' అంటే అంతమందిలో యెవర్నో. అలా కాకుండ 'ఓ పుల్లయ్యా! ఇలా రా' అంటే మనవాడు మనదగ్గర కొస్తాడు. చూచారా యీ పేరు యొక్క ఉపయోగం!

ఈ పేరు అనేది యెన్నిరూపాలు పొందగలదో చెప్పలేము. ఒకమనిషి దగ్గర ఒకరూపం. దేవుడు పొందిన రూపాలైనా గుర్తింప గలుగుతాం గాని యీ పేరు రూపాన్ని మాత్రం గుర్తించలేము. ఒక్కొక్క సమయములో ఒక్కొక్క మనిషిదగ్గర యెన్నో రూపాల్తో వెలుస్తుంది. మచ్చుకి చూడండి. అసలు పేరు రామారావు. పాపం! అతడు పొడుగ్గా ఉన్నాడు. కాబట్టి తోటకూర కాడని పెద్దాపురం చాంతాడని, రేవులో తాడని Long men & Co అని పిలుస్తారు. ఇక పొట్టిగా ఉన్నాడు అనుకోండి. అతన్ని గూటం, అడుగుబద్ద, గిడ్డా, లిల్లీపుట్ అండ్ కో, Father Crown అని పిలుస్తారు. లావుగా ఉన్నారనుకోండి అతన్ని బొండాం, Rolling stone దిబ్బరొట్టి అణాయిడ్డేను, బండెక్కు మామా అని పిలుస్తారు. ఎప్పుడూ ఉషారుగా లేకుండ మత్తుగానున్న వాడ్ని చూస్తే 'మత్తూ!' చైనామానే! అని పిలుస్తారు. చూచారా యెన్నిరూపాలో! ఇవన్నీ Petnames ఈ పేర్లన్ని వ్రాయటంలోకూడ చాల రకాలు. ఈమధ్య నాకో ఉత్తరం వచ్చింది. అందులో matter నాకు సంబంధించిందయినా అడుగున సంతకంపెట్టిన K. R. G. Paul అనే వ్యక్తిమాత్రం నాకు తెలియనివాడు. వాడెవడా? అని ఆలోచించి అర్థం చేసుకునేటప్పటికి చచ్చినంత పని జరిగింది. ఈవ్యక్తి నామధేయం కోరుకొండ రామగోపాలం. చూచారా! యెలా మారిందో రాతలో!

ఇక న్యూస్ పేపర్లలోను, నాటక పేపర్లలోను చూడండి కొన్ని వ్రాస్తాను. రాజాజీ, పండిత, స్థానం, బలిజేపల్లి, తుంగల, సి. యస్. ఆర్., ఎస్. పి., బళ్లారి, చొప్పలి, ఇత్యాదుల పేర్లు యెగిరిపోయి యింటి పేర్లు వాడుకలోనికి తీసుకొని వచ్చారు వారు.

ఒకరోజు మధ్యాహ్నం మా ప్యూను ఒక విజిటింగ్ కార్డు తెచ్చియిచ్చాడు. దానిమీద Abraham lincholn అని వుంది. కొంపతీసి గత జీవుడైన అమెరికా ప్రెసిడెంటు కాదుగదా అనుకున్నాను. తీరా జూస్తె ఒక Block satue తయారు. అతని చరిత్ర అంతా వినేసరికి తెల్లబోయాను. ఆవ్యక్తి అసలుపేరు 'వెంకడు' కొన్నాళ్లు మా దగ్గర పాలికాపు. అతనికి వారు ఫండులాటరీలో 2000 వచ్చాయి. అతడు క్రిష్టియన్ మతంలో కలసిపోయి Abraham Lincholn అని పేరు పెటుకున్నాడు. చూచారా యీమార్పు!

వెనక మాకో గురువుగారుండేవారు. ఆయన ఇలాంటి Pet names పెట్టడంలో దిట్ట. క్లాసులోయే యిద్దరయిన మాట్లాడం చూసేటప్పటికి "ఏవిట్రో హరికథల్లో బోడిముండల్లాగ ఆ గొడవ" అనేవాడు. కాంపోజిషన్ బుక్కులు దిద్దుతూ "వర్షాకాలంలో పాకీదొడ్డి బాగుచేసినంత పని చెయ్యాలిరా మీ కాంపోజిషన్ బుక్కు దిద్దుతే" అనేవాడు. అస్తమానూ బజార్లో కనపడితే మారని రూపాయి అనేవాడు. ఒకడు ఒక ప్రశ్నకు జవాబు యిస్తూంటే ఇంకొకడు వానికి అందిస్తే ముసలి బోగంది అనేవాడు. ఇంకా యీలాంటి వెన్నో!

ఇక ఉపాధ్యాయులకు విద్యార్థులు పెట్టేపేర్లు లెక్కపెట్టలేం. ఒక టీచరు చిన్నమీసాలు పెటుకున్నాడు. ఆమీసాలు అచ్చంగా హిట్లరు మీసాలు వలె కనబడ్డాయి. అందుచేత అతన్ని Hitler అని పిలుస్తూ ఉండేవారు. మాకు ఒక ట్రాన్సలేషన్‌కు టీచరు ఉండేవాడు. అతని ముఖం, క్రాపింగు, గొడుగు చూచి Chamberlin అని పేరు పెట్టారు. కొంతమందికి కప్ప, కఫాను లేడి, ముక్కు కుగ్రామ, బడుద్దాయి 2, సి. యమ్. జి, లక్కపిడత, ఏనుగుపిల్ల జపాను యం.

యే, అత్తరు సాహెబు, టమటమా చట్ చట్, ధన్ ధన్, యెన్నెన్నీ! కోటు, లకులునూ! ఒక టీచరు క్రొత్తగా F. A. ప్యాసు అయి వచ్చాడు మా స్కూలుకి. అతడు Vth From లో లైబ్రరీ పీరియడుకు మాత్రం వస్తాడు. వచ్చి ఆయన మాట్లాడుతుంటే భూమి కదలినట్టుంటుంది. అందుచేత అతనికి 'డబ్బా' అని పేరు పెట్టారు.

పాపం! వాళ్లు అందరినీ సమాన దృష్టి లో జూస్తారులెండి. వాళ్లల్లో వాళ్లు పెట్టుకున్న పేర్లు చాల చిత్రంగ ఉంటాయి. చూడండి కొన్ని చెప్పుతాను. బుల్ డాగ్, కొత్తిలం, జట్కావాలా, గంగిరెద్దు, మసి, లంగడా, నాడియా, ప్యాం, డసల్ కారు, గజం, ఉప్పుపిండి, నిప్పట్టు, పోస్టు ప్యూను, మత్తు ఇంకా చాలా ఉన్నవి. చూచారా! ఈ పేరు అనే రెండుఅక్షరాలు యెన్ని అవతారాల్ని ధరిస్తున్నయో!


# చేతిపనుల
# వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళతైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

## కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు 1-0-0. పోస్టు ఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులతో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీ గ్రంథముచూచి సులభముగానభ్యసించతగినది. ప్రతిదర్జీ వారికిని ముఖ్యముగా చేతిలోవుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల

అరుణాచలమొదలి వీధి. 18 బీటు. మద్రాసు.


## "వినోదిని" సంక్రాంతి సంచిక

వినోదిని సంక్రాంతి సంచిక చక్కని గెటప్ తో, ఆర్టు చిత్రాలతో ¼ డెమ్మీలో 120 పుటలతో వెలువడింది. ఈయుద్ధపు దినాల్నికూడ లెక్కచేయకుండా కాగితం ధర విపరీతంగా పెరిగిపోయినా బెంగాలీ గ్లేజు కాగితం పత్రికా నిర్వాహకులు వుపయోగించుట గర్వింపదగినది. వినోదిని పాఠకులకు యిలాంటి కానుక ప్రతివర్షము అర్పిస్తారని ఆశిస్తాం. సంచిక వెల 8 అణాలు:

*

## సినీ "పెంకెపిల్ల"

ఇది సినిమా సంగతుల్నిమాత్రమే చర్చిస్తుందట! అయితే సినీ, పెంకెపిల్ల రెండు నామాల్ని సార్థకపర్చుకోవాలి! తొలిసంచికలో కొన్ని అవకతవక రచనలు వున్నా రెండో సంచికలో అలాంటి రచనలకు ప్రాముఖ్యమివ్వకుండా వుత్తమరచనలతో బాధ్యతగల పత్రికగ వెలువడుతుందనిఆశిస్తున్నాము. సభ్యతావ్యాప్తికి, విద్యా ప్రచారానికి, జాతీయ పరివర్తనకు సినిమా అమూల్యసాధనమనే సత్యాన్ని ఆదర్శంగాపెట్టుకొని పత్రికను నడిపితే యీపత్రికకు మంచి భవిష్యత్ వుండగలదు. సంచిక వెల అణా.

*

## వాణి

"వాణి" తొలి సంచిక మా కార్యాలయం చేరింది. సంచిక చక్కని ఆకృతిలో కులాసాగ చదవడానికి యింపుగ వుంది. సంచిక వెల అణా.

*

## సుభాషిత రత్నాకరం

బెజవాడ పురపాలక సంఘోన్నత పాఠశాలనాంధ్రోపాధ్యాయులు, ఉభయభాషా ప్రవీణులు, శబ్దనేత్రాష్టావధానులునగు పండిత శ్రీ. పింజల సుబ్రహ్మణ్య కవి వారిచే రచింపబడిన "సుభాషిత రత్నాకరము." పిన్న పెద్దలకు సహా పఠనీయ గ్రంథము. చదువ ప్రారంభించిన ఆఖరువరకు చదువ వలయుననే అభిలాష పుట్టుచున్నది. అతి మాధుర్యమై, శులభ శైలిలో ఉపమానములతో 996 గీతపద్యములచే అలరారుచుండు గ్రంథము. ప్రతిఆంధ్రుడును చదువతగినది. ఇట్లాంటిపుస్తకము పాఠశాలలలో పఠనీయగ్రంథముగ వుంచిన చాల వుత్తమము. వెల ఒక రూపాయ. పుస్తకములుదొరకుచోటు శ్రీదేవల అండుకొ, దుర్గా అగ్రహారము. బెజవాడ.